సమాధాన సందేశము

ఆరవ భాగము

అంశము : సంఘము

లోకములో నుండి దేవుని యొక్క నీతిలోనికి పిలువబడి, క్రీస్తునందున్న వారి యొక్క సమూహము

పరిచయము :

పాపము చేత చచ్చిన వారమైన మనము, నీటి బాప్తిస్మం ద్వారా క్రీస్తు యొక్క మరణం, సమాధి పునరుత్థానంలోనికి పాలు పొందినవారమై క్రీస్తు రక్తము ద్వారా శుద్ధి చేయబడినవారమై మనము ఒక నూతన సృష్టిగా, దేవుని పిల్లలుగా క్రీస్తు యొక్క శరీరము నందు ఉన్నాము.

అటువంటి నీవు లేదా నేను, దేవుని యొక్క జ్ఞానములో ఎదగవలసిన అవసరత, అలాగే ఎదుగుతూ ఆయనను సంతోషపరచుచూ, ఆత్మసంబంధమైన జీవితమును జీవించవలసినవారమై యున్నాము.

క్రీస్తు నందు ఎదగాలని ఆశ ఉన్న నీవు తిన్నగా బైబిలు గ్రంథమును చదువవలెను. నీవు చదువుచున్న దానిని నిరూపణతో చదువవలెను. ఒక తర్జుమా కన్నా ఎక్కువ తర్జుమాలు చదవడం వలన ఒక స్పష్టమైన అవగాహనను పొందుకోవడమే కాకుండా మనకు తెలియని అనేక పదాలకు అర్థములు కూడా గ్రహించుకోగలము.

కేవలము గ్రుడ్డిగా ఎప్పుడూ ఎదుటి వారి ఆలోచననూ లేదా పండితుల యొక్క విమర్శను అంగీకరించకూడదు. బైబిలు గ్రంథాన్ని ఆధారంగా చేసుకుని ప్రతీది పరిశీలన చేయవలసిన అవసరత, భారము చదువరివైన నీ మీద ఉన్నది అని స్పష్టముగా గ్రహించుకొనుము.

విషయసూచిక


| | పేజీ నెంబరు |
| --- | --- |
| మానవుని యొక్క స్థితి | 01 |
| రక్షన క్రీస్తు ద్వారా కలుగును | 03 |
| యేసు ఏమి కట్టెను | 06 |
| క్రీస్తు యొక్క శరీరమైన సంఘములో దేవుడు ఎవరిని ఉంచెను? | 09 |
| ఎంపిక చేసుకొనుటలో స్వాతంత్ర్యము | 13 |
| క్రీస్తున్నందు ఉండుట అంటే అర్థమేమిటి? | 17 |
| ప్రభువు ఏ విధంగా ఆయన సంఘమును నిర్వహిస్తారు? | 20 |


మానవుని యొక్క స్థితి

పాఠము-01 :

ఏ జీవముగల దేవుని నుండి మానవుడు వేరుచేయబడ్డాడో, ఆ జీవము గల దేవునితో మానవుడు తిరిగి సమాధానపడవలసి యున్నది. క్షమాపణ మరియు విమోచన అంటే ఏమిటి? క్షమాపణ మరియు విమోచన ఎందుకు అంత ప్రాధాన్యత కలిగియున్నది?

ఏ పాపమూ చేయని స్థితిలో ఆదాము, హవ్వలు ఎంతకాలం జీవించారో మనకు తెలియదు కాని ఆదికాండము 1 మరియు 2 అధ్యాయాలలో వారు పాపము చేయుటకు లేదా దేవునికి అవిధేయులగుటకు నిర్ణయించుకున్నారు. అలా ఎంపిక చేసుకొనుట లేదా దేవునికి వ్యతిరేఖంగా పని చేయుట అను ఈ నిర్ణయము పూర్తిగా వారికి దేవునితో ఉన్న సంబంధమును మార్చివేసినది. వెంటనే దేవుడు వారిని తనతో ఉన్న ఆ సంపూర్ణ స్నేహ సంబంధం నుండి, దేవుని పరదైసు అయిన ఏదేను తోట నుండి వారిని తొలగించాడు. వారు తమ ప్రియమైన తండ్రి నుండి, సృష్టికర్త నుండి వేరుచేయబడ్డారు. అయితే దేవుడు, మానవుడు కోల్పోయిన ఆ సంపూర్ణ మంచి సంబంధమునకు మానవుని తిరిగి తీసుకు వచ్చుటకు ఒక ప్రణాళిక లేదా సంకల్పము కలిగి ఉన్నాడు.

మోసగాడు, అబద్దమునకు జనకుడు, అపవాది అయిన సాతాను, సర్పముతో ఆయన ఇలా చెప్పాడు.

ఆదికాండము 3:15

“మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును, ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీదకొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను”.

తర్వాత కయీను యొక్క అంగీకరింపరాని అర్పణతో దేవుడు మరలా మానవుని యొక్క తిరుగుబాటు చేసే పరిస్థితులను

హెచ్చరించాడు.

ఆదికాండము 4:7

"నీవు సత్క్రియ చేసిన యెడల తలనెత్తు కొనవా? సత్క్రియ చేయని యెడల వాకిట పాపము పొంచియుండును. నీ యెడల దానికి వాంఛ కలుగును. నీవు దానిని ఏలుదువనెను.

కయీను దేవుని హెచ్చరికను ఎంతమాత్రము వినలేదు. తన సహోదరుడైన హేబేలును చంపి మరింత పాపము చేశాడు. అందుచేత దేవుడు కయినును వెళ్ళగొట్టబడినవాడిగా, దేశదిమ్మరిగా ఆయన సన్నిధికి రాకుండ వెలివేసెను.

నోవాహు దినములలో కూడా, మనము చదివాము "ఆదికాండము 6:5- నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడూ కేవలము చెడ్డదనియు యెహోవా చూచెను.

నీతిమంతుడైన నోవాహు మరియు ఆయనతో ఉన్న ఎనిమిది మందిని తప్ప, మిగతా భూమి మీద ఉన్న ప్రజలనందిరిని జలప్రళయము ద్వారా నాశనం చేసి ఆయన ముందున్న దుష్టత్వం అంతటినీ తొలగించారు.

సొదొమా, గొమొఱ్ఱాలను గూర్చి దేవుడు తన ఆలోచనలను అబ్రాహామునకు తెలియజేశారు. ఆదికాండము 18:20-21 మరియు 19:24-25

"మరియు యెహోవా - సొదొమ, గొమొఱ్ఱాలను గూర్చిన మొర గొప్పది గనుకను వాటి పాపము బహుభారమైనది గనుకను, నేను దిగిపోయి నా యొద్దకు వచ్చిన ఆ మొర చొప్పుననే వారు అసంపూర్ణముగా చేసిరో లేదో చూచెదను, చేయని యెడల నేను తెలిసికొందుననెను".

అప్పుడు యెహోవా సొదొమ మీదను గొమొఱ్ఱా మీదను యెహోవా యొద్ద నుండి గంధకమును అగ్నిని ఆకాశము నుండి కురిపించి, ఆ పట్టణములను ఆ మైదానమంతటిని ఆ పట్టణములలో నివసించిన వారి నందరిని నేల మొలకలను నాశనము చేసెను.

దేవుడు సొదొమా, గొమొఱ్ఱాలోనున్న కీడు అంతటనే తొలగించెను.

ఈ సంఘటనలు అన్నీ దేవుడు దుష్టత్వాన్ని, అవిధేయతను లేదా పాపాన్ని సహించడు. అలా చేసే వారిని ఖచ్చితంగా దేవుడు శిక్షిస్తాడు.

రోమా 3:23, 6:23 మరియు 12:19-20 పౌలు చెప్పాడు "అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు ...ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము. అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము... మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి. పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలము నిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడు.

క్రీస్తునందున్న వారికి యాకోబు ఇలా వ్రాస్తున్నాడు. 1:12-15

"శోధన సహించువాడు ధన్యుడు, అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందును. దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు. ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు - నేను దేవుని చేత శోధింపబడుచున్నానని అనకూడదు. ప్రతివాడును తన స్వకీయమైన దురాశ చేత ఈడ్వబడి మరులుకొల్పబడినవాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును".

ఈ విధముగా పాపము యొక్క ఫలితాలు నుండి నీవు నేను క్షమించబడి, విమోచింపబడి, సమాధానపరచబడి దేవునితో నీతి సంబంధాన్ని ఏర్పరచుకొనుటకు పాపపు జీవితము నుండి వెనుకకు రావలసిన అవసరం చాలా ఉన్నది.

అలా ఎవరైతే క్షమించబడతారో మరియు దేవునితో సమాధానపరచబడతారో వారిని దేవుడు, క్రీస్తు శరీరమైన సంఘములో ఉంచుతారు.

ప్రశ్నలు :

1) దేవుడు మానవుని ఏదేను తోట నుండి ఎందుకు తొలగించెను?

ఎ) పరదైసు సిద్ధమయ్యే వరకూ అది ఒక తాత్కాలిక ప్రదేశము

బి) అక్కడ తిరిగులాడుచున్న సాతాను నుండి వారిని కాపాడుటకు

సి) వారు దేవుని ఆజ్ఞలను అవిధేయులైనారు

డి) జలప్రళయం ద్వారా ఏదేను నాశనం చేయబడినందువల్ల

2) పాపము పరిణామాలు లేదా ఫలితాలు క్రీస్తుకు ముందు ముగించబడలేదు.

అవును......... కాదు........

3) దేవుడు సొదొమా, గొమొఱ్ఱాల గొప్ప పాపాన్ని క్షమించాడు.

అవును.......... కాదు.......

4) పాపమునకు జీతము మరణము

అవును.......... కాదు...........

5) మానవుడు పాపము చేయుటకు కారణము ఏమిటి?

ఎ) దేవుడు మానవుని శోధించుట

బి) దుష్టకోరికలు

సి) దుష్టకోరికలకు లోనగుట వలన

.............................................................

రక్షణ క్రీస్తు ద్వారా కలుగును

పాఠము : 2

దానియేలు, రాజైన నెబుకద్నెజరు యొక్క కలలో ఉన్న బంగారు, వెండి, ఇనుము, మట్టిలతో చేయబడిన విగ్రహమునుగూర్చి వివరణ తెలియచేసాడు. ఇక్కడ ఒక గొప్ప ప్రవచనము ఉన్నది.

దానియేలు 2:44 :

"ఆ రాజుల కాలములలో పరలోకముందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము దాని పొందినవారికి గాక మరెవరికిని చెందదు. అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగముల వరకు నిలుచును.

దేవుడు, క్రీస్తు ప్రభువు పుట్టుకను ముందే ఆయన సర్వోన్నతుని కుమారుడు అని, తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును అని ప్రకటించారు (లూకా 1:32 మరియు మత్తయి 1:21)

"మరునాడు యోహాను యేసు తన యొద్దకు రాగా చూచి – ఇదిగో లోకపాపమును మొసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల".

యోహాను 1:29-30 : యేసు, యోహాను చేత, యొర్దాను నదిలో బాప్తిస్మము పొందినప్పుడు ఆకాశము తెరువబడి "నీవు నా ప్రియ కుమారుడవు, నీ యందు నేనానందించుచున్నానని ఒక శబ్దము ఆకాశము నుండి వచ్చెను".

కొన్ని సంవత్సరములైన తర్వాత ఆయన అధికారము గలవాని వలె బోధించుచూ అద్భుతములు, సూచకక్రియలు, మహత్కార్యముల చేత ఆయన బోధను స్థాపించుచూ, గ్రుడ్డి వారికి చూపునిస్తూ, చెవిటివారికి వినికిడిని ఇస్తూ, కుంటివారిని నడిపిస్తూ, చనిపోయిన వారిని బ్రతికిస్తూ ఆయన బోధను స్థాపించుచూ ఉండెను.

ప్రభువు స్థాపించిన సంఘమునకు ప్రభువే మూలరాయి అయి ఉన్నాడు. ఎఫెసీ 2:20 "క్రీస్తు యేసు ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును, ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడియున్నారు.

1కొరింథి. 3:11 – "వేయబడినది తప్ప మరియొక్క పునాది ఎవడును వేయనేరడు. ఈ పునాది యేసుక్రీస్తే" మరియు 2 తిమోతి 2:19 "అయినను దేవుని యొక్క స్థిరమైన పునాది నిలుకడగా ఉన్నది. ప్రభువు తనవారిని ఎరుగును. అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు.

యేసు, ఆయన శిష్యులు కైసరయ ప్రాంతములకు ఫిలిప్పుదైన వచ్చినప్పుడు "మనుష్య కుమారుడు ఎవడని జనులు చెప్పుకొనుచున్నారని తన శిష్యులను అడిగెను. మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారిని అడిగెను. నీవు సజీవుడగు దేవుని కుమారుడవని పేతురు చెప్పెను. మత్తయి 16:15

వెంటనే యేసు అక్కడ పేతురు చేత చెప్పబడిన ఆ వాస్తవం పైన అనగా ఆయన దేవుని కుమారుడు అను సత్యముపైన ఆయనకు విధేయులైన వారి సమూహమును స్థాపిస్తానని ప్రభువు చెప్పారు. – "నా సంఘము"

ఎఫెసీ 1:18-23 : "మరియు మీ మనోనేత్రములు వెలిగింపబడినందున, ఆయన మిమ్మును పిలిచిన పిలుపు వల్లనైన నిరీక్షణ ఎట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యమెట్టిదో, ఆయన క్రీస్తు నందు వినియోగపరచిన బలాతిశయమును బట్టి విశ్వసించు మన యందు ఆయన చూపుచున్న తన యొక్క అపరిమితమైన మహాత్మ్యమెట్టిదో, మీరు తెలిసికొనవలెనని, మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క దేవుడైన మహిమస్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుట యందు మీకు జ్ఞానమును, ప్రత్యక్షతయును గల మనస్సు అనుగ్రహించునట్లు, నేను నా ప్రార్థనల యందు మిమ్మును గూర్చి విజ్ఞాపన చేయుచున్నాను.

ఆయన ఆ బలాతిశయము చేత క్రీస్తును మృతులలో నుండి లేపి, సమస్తమైన ఆధిపత్యము కంటెను అధికారము కంటెను, శక్తి కంటెను, ప్రభుత్వము కంటెను, ఈ యుగము నందు మాత్రమే గాక రాబోవు యుగము నందును పేరు పొందిన ప్రతి నామము కంటెను, ఎంతో హెచ్చుగా పరలోకము నందు ఆయనను తన కుడి పార్శ్వమున కూర్చుండబెట్టుకొని యున్నాడు.

మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తము పైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము సమస్తమును పూర్తిగా నింపుచున్న వాటని సంపూర్ణతయై యున్నది".

యేసు పేతురుతో ప్రభువు సంఘము భవిష్యత్‌లో కట్టబడుతుందని చెప్పారు.

మత్తయి 16:18 :

"మరియు నీవు పేతురువు. ఈ బండమీద నా సంఘమును కట్టుదును. పాతాళ లోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవని నేను నీతో చెప్పుచున్నాను".

ఏది ఏమైనప్పటికీ ప్రభువు చెప్పిన ఈ మాటలను మార్కు వ్రాసియుంచారు. మార్కు 9:1 : "మరియు ఆయన – ఇక్కడనిలిచియున్న వారిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచువరకు మరణము రుచిచూడరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాననెను.

అపో॥ కార్యములు 2:1-4 :

"పెంతెకొస్తను పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడి యుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన ఆలి కంటె ఒక ధ్వని ఆకాశము నుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్ని జ్వాలలువంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్‌శక్తి అనుగ్రహించనకొలది అన్యభాషలతో మాటలాడసాగిరి".

ఈ వాక్యాన్ని బట్టి మార్కు సువార్త 9:1లో చెప్పబడిన ప్రకారము "బలముతో వచ్చుట" అను మాట నెరవేరినట్లు మనము చూడగలము.

అపో॥ కార్యములు 2:36-37, 41-42, 46-47 ప్రభువు గాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను. వారు ఈ మాట విని హృదయములలో నొచ్చుకొని – సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడకు అపోస్తలులను అడుగగా?"

పేతురు – "మీరు మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరము పొందుదురు. ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన వారికందరికినీ చెందునని వారితో చెప్పెను".

"కాబట్టి అతని వాక్యము అంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి. ఆ దినమందు ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి. వీరు అపోస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి".

మరియు వారేక మనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరి వలన దయ పొందిన వారై ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోనూ ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను.

ఈ ప్రజలు అందరు తమ యొక్క పాపపు స్థితిని గుర్తించుకొని దేవుని చేత పిలువబడినవారై క్రీస్తు నందు విశ్వసించి, నీటి ద్వారా క్రీస్తు యేసు మరణములోనికి బాప్తిస్మము పొందిన వారై ఆ తర్వాత దేవుని చేత ఆయన ప్రజలైన వారితో చేర్చబడిరి. అదే ప్రభువు "కట్టుదును" అని చెప్పిన ఎక్లెషియా (???), పాపక్షమాపణ పొందిన ప్రజల సమూహము – ఆయన శరీరము, ప్రభువు సంఘము అని వాక్యము చెప్పుచున్నది.

ప్రశ్నలు :

1) యేసు బాప్తిస్మము పొందినపుడు, పరలోకము నుండి ఏమని శబ్దము వచ్చెను?

ఎ) లోకపాపములను మోసికొనుపోవు దేవుని గొర్రెపిల్ల

బి) ఇక నుండి ఈయన దేవుని కుమారుడు అని పిలువబడతాడు

సి) నీవు నా ప్రియకుమారుడవు. నీ యందు నేను ఆనందించుచున్నాను.

2) సంఘమునకు మూలరాయి ఎవరు?

ఎ) పేతురు

బి) క్రీస్తు

సి) అపోస్తలులు

డి) పోప్

3) క్రీస్తు సిలువ వేయబడక ముందే ఆయన సంఘమును స్థాపించెను

అవును........ కాదు..........

4) దేవుడు నజరేయుడైన యేసును ప్రభువుగాను, క్రీస్తుగాను నియమించెను

అవును........ కాదు..........

5) పేతురు మరియు కడమ అపోస్తలుల ద్వారా సమాధాన సందేశము విన్న తర్వాత 3000 మంది ఏమి చేశారు?

ఎ) ఆ సందేశం విన్న వెంటనే రక్షించబడిరి. ఇంక ఏమి చేయలేదు

బి) దేవాలయములో ఒక గొర్రె పిల్లను పాప పరిహారార్థ బలిగా అర్పించారు.

సి) నీటిలో ముంచబడుట ద్వారా బాప్తిస్మము పొందరు

డి) అపోస్తలుల బోధలో కొనసాగించబడ్డారు

ఇ) (బి) మరియు (సి)

ఎఫ్) (సి) మరియు (డి)

.....................................................

యేసు ఏమి కట్టెను?

పాఠము-03

సంఘము అను పదము, ఎక్లెషియా, అంటే ఒక ఉద్దేశ్యముతో పిలువబడినవారు అని అర్థము. ఈ విధముగా పాపపు జీవితము నుండి పరిశుద్ధమైన, నీతియుక్తమైన జీవితములోనికి క్రీస్తుకు విధేయులగుట ద్వారా వచ్చిన వారే క్రీస్తు స్థాపించిన సంఘము.

క్రీస్తును అనుసరిస్తూ, నీతియుక్తమైన జీవితమును, పాపము లేని వారిగా జీవించవలసిన వారై యున్నారు. పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడలేడు (హెబ్రీ 12:14).

యేసు ఆయన శిష్యులను – "మీరైతే నేనెవరిని అనుకొనుచున్నారని అడిగెను?" సీమోను పేతురు ఆపై ప్రశ్నకు జవాబుగా "నీవు సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తువని చెప్పెను". యేసు వెంటనే ఇలా చెప్పారు.

అందుకు యేసు – సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనే గాని నరులు నీకు బయలు పరచలేదు. మరియు నీవు పేతురువు ఈ బండమీద నా సంఘమును కట్టుదును. పాతాళ లోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నీతో చెప్పుచున్నాను.

పరలోక రాజ్యము యొక్క తాళపు చెవులు నీకిచ్చెదను. నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోకమందును బంధింపబడును; భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను".

యేసు, తన రాజ్యము వచ్చు సమయము గూర్చి మరింత స్పష్టతను కలిగి యున్నారు. "ఇక్కడ నిలిచియున్న వారిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచు వరకు మరణము రుచిచూడరని నిశ్చయముతో మీతో చెప్పుచున్నాననెను" మార్కు 9:1.

యేసు తన మాటలు వినిన ప్రజలు జీవించి ఉండగానే క్రీస్తు తన సంఘమును స్థాపించును అనే స్పష్టతను సవివరంగా మనము గ్రహించగలము.

యేసు పునరుత్థానము జరిగి కొన్ని దినములైన తర్వాత, అపోస్తలులు అందరూ ఆయన ముందుగా బోధించిన రీతిగా తిరిగి అందరూ యెరూషలేమునకు తిరిగి వెళ్ళిరి. అది పెంతెకొస్తను పండుగ దినము కాబట్టి అనేక మంది యూదులు కూడా యెరూషలేములో కూడికొనియున్నారు. అకస్మాత్తుగా వీచిన బలమైన గాలివంటి ధ్వని వారినందరిని అపోస్తలుల బోధ వినడానికి సమావేశ పరచినది. ఈ మంచి అవకాశమును పేతురు మరియు మిగతా అపోస్తలులు ఉపయోగించుకుని ఆ ప్రజలందరూ ఏమైయున్నారో వారి యొక్క నాయకులు ఏమి చేశారో తెలియజేస్తూ మాట్లాడారు.

"మీరు సిలువ వేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను. వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని – సహోదరులారా మేమేమి చేతుమని పేతురును కడమ అపోస్తలులను అడుగగా పేతురు – మీరు మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతి వాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని అనగా

ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను". అపో॥ కార్యములు 2:36-39.

కొంత సమయం తర్వాత లూకా ఈ విధంగా వ్రాశారు ???????????????????

"ప్రజల మధ్య అనేకమైన సూచక క్రియలను, మహత్కార్యములను అపోస్తలుల చేత చేయబడుచుండెను. మరియు వారందరు ఏకమనస్కులై సొలొమోను మంటపములో ఉండిరి. కడమ వారిలో ఎవడును వారితో కలిసికొనుటకు తెగింపలేదు గాని ప్రజలు వారిని ఘనపరచుచుండిరి. పురుషులును స్త్రీలును అనేకులు మరియెక్కువగా విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి. అందుచేత పేతురు వచ్చుచుడగా జనులు రోగులను వీధులలోనికి తెచ్చి వారిలో ఎవనిమీదైనను అతని నీడయైనను పడవలెనని మంచముల మీదను పరుపుల మీదను వారిని ఉంచిరి" అపో॥ కార్యములు 5:12-15.

"దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరూషలేములో బహుగా విస్తరించెను. మరియు యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడిరి" అపో.కా. 6:7.

ఈ విధముగా పరిస్థితులు అన్ని మార్చబడ్డాయి. యూదుల నాయకులు ఎవరైతే యేసు చేసిన అద్భుతములు తిరస్కరించి ఆయనను సిలువ వేసిరో, వారే మరలా విధేయులైన శిష్యులుగా ఆయన సంఘమునందు చేర్చబడిరి.

"ఆ కాలమందు యెరూషలేములోని సంఘమునకు గొప్ప హింస కలిగినందున, అపోస్తలులు తప్ప అందరు యూదయ సమరయ దేశముల యందు చెదరిపోయిరి" అపో॥ కార్యములు 8:1.

"సౌలయితే ఇంటిటజొచ్చి, పురుషులను, స్త్రీలను ఈడ్చుకొని పోయి, చెరసాలలో వేయించి సంఘమును పాడు చేయుచుండెను" అపో॥ కార్యములు 8:3.

ఇక్కడ హింస పొందుట, సంఘమును పాడుచేయుట అనునది మనుష్యులు అనగా సంఘములో చేర్చబడిన సభ్యులు హింసించబడ్డారు కాని అక్కడ జీవము లేని భవనము లేదా మరే వస్తువులు కూడా హింసించబడలేదు అని గ్రహించాలి.

ఇక్కడ హింస సంఘమునకు వ్యతిరేఖముగా జరిగినది. కాబట్టి అక్కడ హింస కలుగక ముందే సంఘము ఉన్నది అని చదువరులు గ్రహించాలి. వాస్తవానికి హింస పొందుట బాధాకరమైన విషయము అయినప్పటికీ ఇక్కడ సంఘము హింసపొందుట వలన మేలు జరిగింది. అనగా "కాబట్టి చెదరిపోయిన వారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి" అపో॥ కార్యములు 8:4.

ఒకప్పుడు సౌలుగా ఉండి తర్వాత పౌలుగా మారిన ఆయన అంతియొకయలో సువార్తను ప్రకటించుచున్నాడు.

"వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మ నేను బర్నబాను సౌలును పిలిచిన పని కొరకు వారిని నాకు ప్రత్యేక పరచుడని వారితో చెప్పెను. అంతటవారు ఉపవాసముండి ప్రార్థన చేసి వారి మీద చేతులుంచి వారిని పంపిరి" అపో॥ కార్యములు 13:2-3.

"తరువాత పౌలును అతనితో కూడ ఉన్నవారును ఓడ యెక్కి పాపు నుండి బయలుదేరి పంఫూలియాలో ఉన్న పెర్గేకు వచ్చిరి" అపో॥ కార్యములు 13:13

"మరుసటి విశ్రాంతి దినమున దాదాపుగా ఆ పట్టణమంతయు దేవుని వాక్యము వినుటకు కూడి వచ్చెను. యూదులు జనసమూహములను చూచి మత్సరముతో నిండుకొని దూషించుచూ పౌలు చెప్పిన వాటికి అడ్డము చెప్పిరి. అప్పుడు పౌలును బర్నబాయు ధైర్యముగా ఇట్లనిరి. దేవుని వాక్యము మొదటి మీకు చెప్పుట ఆవశ్యకమే. అయినను మీరు దానిని త్రోసివేసి మిమ్మును మీరే నిత్యజీవమునకు అపాత్రులుగా ఎంచుకొనుచున్నారు. గనుక ఇదిగో మేము అన్యజనుల యొద్దకు వెళ్ళుచున్నాము. ఏలయనగా "నీవు భూదిగంతముల వరకు రక్షణార్థముగా ఉండునట్లు, నిన్ను అన్యజనులకు వెలుగుగా ఉంచియున్నాను" (యెషయా 49:6 నుండి) అని ప్రభువు మాకు ఆజ్ఞాపించెననిరి. అన్యజనులు ఆ మాట విని సంతోషించి దేవుని వాక్యమును మహిమపరచిరి. మరియు నిత్యజీవమునకు నిర్ణయింపబడిన వారందరు విశ్వసించిరి. అపో॥ కా॥ 13:44-48

"ఈకొనియలో జరిగినదేమనగా, వారు కూడి యూదుల సమాజమందిరములో ప్రవేశించి తేటగా బోధించినందున అనేకులు, యూదులును, గ్రీసుదేశస్థులును విశ్వసించిరి" అపో॥కా॥ 14:1

ఇక్కడ మరియు అనేక సువార్త ప్రయాణాలలో వారు లుస్త్ర, దెర్బే, లుకొనియా, కొరింథు, ఎఫెసు, ఏథేన్సు, ఫిలిప్పే మరియు అతి ప్రాముఖ్యమైన పట్టణమైన రోమాలోనూ సువార్త ప్రకటించారు.

"పౌలు రెండు సంవత్సరములు పూర్తిగా తన అద్దె యింట కాపురముండి, తన యొద్దకు వచ్చు వారినందరిని సన్మానించి, ఏ ఆటంకమును లేక పూర్ణ ధైర్యముతో దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుచు, ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన సంగతులు బోధించుచు ఉండెను". అపో॥కా॥ 28:30-31.

ఆయన వెళ్ళిన ప్రతీచోట సువార్త అనగా యేసు యొక్క మరణము, సమాధి, పునరుత్థానమును ప్రకటించెను. ఈ సువార్తను గూర్చే

పౌలు ఇలా చెప్పెను.

"సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి మొదట యూదునికి, గ్రీసుదేశస్థునికి కూడా రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది". రోమా 1:16

దేవుని కుమారుడైన క్రీస్తు ఉద్దేశపూర్వకముగా, తండ్రియైన దేవుని చిత్తానుసారముగా పరలోకమును విడిచి శరీరధారియై ఆయన సృష్టించిన ప్రజలు మధ్యలో జీవించెను. అంతేకాకుండా ఆయన కావాలని ప్రజల పాపానికి ప్రాయశ్చిత్తార్థముగా రోమా ప్రభుత్వానికి ఆయనను సిలువ వేయడానికి అనుమతినిచ్చి సిలువ మరణమును అనుభవించి మరణించెను. ఆయన దేహమును సమాధి చేసి ఆయన దేహమును ఎత్తికొని పోకుండా కావలి వారిని పెట్టి మరింత భద్రము చేసిరి. అయితే పరమందున్న జీవముగల దేవుడు ఆయన దేహమును సమాధిలో కుళ్ళిపోకుండా సమాధిని, మరణమును జయించి మరలా తిరిగి లేపెను. 40 దినములు తర్వాత మరలా తిరిగి పరలోకమునకు వెళ్ళినట్టు అపోస్తలులు చేత సాక్ష్యము చెప్పబడింది. తర్వాత వారిని ఆదరించి, నడిపించడానికి పరిశుద్ధాత్మ పంపబడింది. రక్షణు గూర్చిన దేవుడు ఏర్పరచిన శక్తియైయున్నది.

తర్వాత యూదులు ఆ తర్వాత కొంతమంది అన్యులు ఆయనను ప్రభువుగాను, రాజుగాను, అభిషిక్తునిగా అంగీకరించి దేవుని చిత్తాన్ని అంగీకరించారు. యూదయ, గలిలయ, సమరయ ప్రాంతములో ఉన్నవారు, ఆయన జీవించినప్పుడు ఆయనతో కూడా ఉన్నవారు ఆయన యొక్క మరణములో, సమాధిలో, పునరుత్థానములో పాలు పొందారు. ఆయన తిరిగి మరలా పరలోకమునకు చేర్చబడుటను కూడా ప్రత్యక్షంగా చూసి సాక్ష్యమిచ్చారు.

కాబట్టి మానవులకు ఆయన పాపక్షమాపణ, రక్షణ పొందుటకు ఏయే విషయాలు బోధించాడో ఆయా విషయాలు మనుష్యులందరూ తెలుసుకోవలసిన అవసరం చాలా ఉన్నది. పాపపు జీవితమును విడిచిపెట్టి, క్రీస్తు నందు నమ్మిక యుంచి, విశ్వాసము ద్వారా ఆయన ఆజ్ఞలకు లోబడి ఎవరైతే జీవిస్తారో అట్టి వారిని దేవుడు ప్రభు యొక్క సంఘమునకు చేర్చును. ఈ పిలువబడిన ప్రజలే ప్రభువు యొక్క సంఘము, ఆయన వధువు, ఆయన శరీము, ఆయన రాజ్యము. ఆయనకై పిలువబడినవారి సమూహము.

ఆయన మార్పు చెందిన ప్రజల యొక్క సమూహమును కట్టెను. మార్పుచెందని ప్రజలను, ఆయనకు లోబడని ప్రజలను ఆయన కట్టలేదు. ఆయన శరీరమై యున్న ఆయన ప్రజలకు ఆయన అనేక పనులను నియమించి వారిని ప్రభువు తన సంఘములో ఉంచి ఆయన సంఘమును శరీరమునకు పోల్చి యున్నాడు. ఆత్మసంబంధమైన శరీరములో ప్రతీ క్రైస్తవుడు అనగా ప్రతీ సభ్యుడు తనదైన పనిని కలిగియున్నాడు. కానీ యేసు ఈ యొక్క శరీరమునకు శిరస్సు అయ్యి ఉన్నాడు. ఆయనే దానిని నడిపిస్తారు (ఎఫెసీ 5:23).

ప్రశ్నలు :

1. ప్రభువు భూమి మీద జీవించిన కాలంలోనే తండ్రి చిత్తము చేయుచూ, ఆయనతో జీవించిన ప్రజలు కొందరు చనిపోకముందే ఆయన తన సంఘమును కట్టెను.

   అవును............ కాదు............

2. క్రీస్తు సంఘమే క్రైస్తవులు ఆరాధించు పరిశుద్ధ స్థలము

   అవును............ కాదు............

3. క్రీస్తు సంఘములో దేవుని చేత చేర్చబడిన ప్రజలు ఎవరనగా

   ఎ) రక్షింపబడిన ప్రతీ మనుష్యుడు

   బి) నమ్ము ప్రతీవాడు

   సి) ఆయన ఆజ్ఞలకు లోబడి, విశ్వాసంతో జీవించువారు

4) ఒకడు ఏ విధంగా ప్రభువు సంఘములో చేర్చబడగలడు?

   ఎ) బాప్తిస్మము

   బి) దేవుడు

   సి) అసెంబ్లీలో ఉన్న సభ్యులు ఎన్నుకోవడం వలన

5) యేసు యొక్క మరణము, పునరుత్థానమును తిరస్కరించువారు తమ్మును తాము నిత్యజీవమునకు అపాత్రులుగా చేసుకొనుచున్నారు.

   అవును............ కాదు............

.....................................................................................

క్రీస్తు శరీరమైన సంఘములో దేవుడు ఎవరిని ఉంచెను?

పాఠము : 4

విమోచన అంటే ఏమిటి? అది ఎందుచేత చాలా ప్రాముఖ్యమైనది? లేదా మనము ఎవరి నుండి వేరుచేయబడ్డాము మరలా తిరిగి ఎవరితో సమాధానపరచబడాలి అని ఆశపడుచున్నాము?

దేవుడు నేల మట్టి నుండి నరుని సృష్టించెను అంతేకాకుండా తన స్వరూపమందు తన పోలిక చొప్పున నరుని సృజించెను. ఈ విధంగా సృష్టించిన తర్వాత దేవుడు మానవునితో నడిచెను, మాట్లాడెను. అంతేకాకుండా మంచిని అయినా, చెడుఅయినా ఎన్నుకునే సామర్థ్యాన్ని సంపూర్ణ సృష్టిగా, నీతిమంతుడిగా దేవుడు మానవుడుకి అనుగ్రహించెను.

ఆ పరదైసులో మానవుని ఉంచి ఏదేను తోటను సేద్యపరచుటకు మరియు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినకూడదని చెప్పెను.

మానవుడు ఎంతకాలం ఆ సంపూర్ణ స్థితిలో గడిపాడోమనకు అయితే తెలియదు. కాని ఆదికాండము ఒకటి మరియు రెండు అధ్యాయాలలో ఆదాము, హవ్వలు పాపము చేయుటకు దేవునికి అవిధేయులగుటకు నిర్ణయించుకున్నట్లుగా చూడగలము.

ఈ పనిగాని, ఎంపిక గాని దేవునితో వారికున్న సంబంధాన్ని మార్చివేసినది. ఆ సంపూర్ణమైన సంబంధం నుండి, పరదైసు అయిన ఏదేను తోట నుండి వారిని దేవుడు తొలగించాడు. వారు వారి యొక్క సృష్టికర్త నుండి, ప్రియమైన తండ్రి నుండి వేరుచేయబడ్డారు. అయితే పరమందున్న దేవుడు మానవుడు కోల్పోయిన ఆ స్థితి నుండి మరలా మానవుని వెనక్కితెచ్చుటకు ఒక ప్రత్యేకమైన ప్రణాళికను కలిగియున్నాడు. అబద్దానికి జనకుడు, మోసగాడు అయిన సాతానుకి దేవుడు ఇలా చెప్పాడు.

“మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును, ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీదకొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను”. ఆది. 3:15

కయీను యొక్క అంగీకరింపరాని అర్పణతో దేవుడు మరలా మానవుని యొక్క తిరుగుబాటు చేసే పరిస్థితులను హెచ్చరించాడు.

ఆదికాండము 4:7 : “నీవు సత్క్రియ చేసిన యెడల తలనెత్తు కొనవా? సత్క్రియ చేయని యెడల వాకిట పాపము పొంచియుండును. నీ యెడల దానికి వాంఛ కలుగును. నీవు దానిని ఏలుదువనెను.”

కయీను దేవుని హెచ్చరికలను వినలేదు. అతని సహోదరుడైన హేబేలును చంపి మరింత పాపము చేశాడు. అందుచేత దేవుడు ఆయన సన్నిధి నుండి తొలగించి దేశదిమ్మరిగా, వెలివేయబడినవాడిగా దేవుని చేత శిక్షించబడ్డాడు.

చాలా సంవత్సరాల తర్వాత నోవాహు దినములలో మనము చదివాము “నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడూ కేవలము చెడ్డది” ఆది. 6:5.

ఈసారి దేవుడు పూర్తిగా భూమి మీద నున్న చెడు అంతటిని జలప్రళయం ద్వారా నాశనం చేశారు. నోవాహును అతని కుటుంబమును మాత్రము దేవుడు రక్షించాడు.

వందల సంవత్సరాల తర్వాత అబ్రహాము సమయములో సొదొమా, గొమొఱ్ఱాలను గూర్చి దేవుడు ఆయన ఆలోచనలను అబ్రాహామునకు తెలియజేశెను. ఆదికాండము 18:20-21 మరియు 19:24-25

“మరియు యెహోవా - సొదొమ, గొమొఱ్ఱాలను గూర్చిన మొర గొప్పది గనుకను వాటి పాపము బహుభారమైనది గనుకను, నేను దిగిపోయి నా యొద్దకు వచ్చిన ఆ మొర చొప్పుననే వారు అసంపూర్ణముగా చేసిరో లేదో చూచెదను, చేయని యెడల నేను తెలిసికొందుననెను”.

అప్పుడు యెహోవా సొదొమ మీదను గొమొఱ్ఱా మీదను యెహోవా యొద్ద నుండి గంధకమును అగ్నిని ఆకాశము నుండి కురిపించి, ఆ పట్టణములను ఆ మైదానమంతటిని ఆ పట్టణములలో నివసించిన వారి నందరిని నేల మొలకలను నాశనము చేసెను.

ఈ నాలుగు సందర్భాల ద్వారా దేవుడు, దుష్టత్వాన్ని అవిధేయతను లేదా పాపమును వాటిని అభ్యసించు వారి పట్ల చర్య తీసుకుంటాడని గ్రహించగలము.

రోమా 3:23, 6:23 మరియు 12:19-20 పౌలు చెప్పాడు “అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు ...ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము. అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము... మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి. పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలము నిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది”.

యాకోబు క్రీస్తునందున్న వారిని 1:12-15లో ఇలా హెచ్చరించాడు...

“శోధన సహించువాడు ధన్యుడు, అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందును. దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు. ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు - నేను దేవుని

చేత శోధింపబడుచున్నానని అనకూడదు. ప్రతివాడును తన స్వకీయమైన దురాశ చేత ఈడ్వబడి మరులుకొల్పబడినవాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును".

ఈ విషయాలు అన్నీ గ్రహించిన నీవు, నేను క్షమించబడి, విమోచింపబడి, సమాధాన పరచబడి తిరిగి దేవునితో నీతియుక్తమైన సంబంధమునకు చేర్చబడవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇది ప్రాముఖ్యమైనది.

దేవుడు జీవమునకు, జీవితానికి మూలమైయున్నాడు. పాపులందరూ నిత్యనరకమునకు పోవలసిన వారైయున్నారు. ఈ తరుణంలో అందరూ దేవునితో సమాధానపరచబడి, నిత్యజీవమునకు హక్కుదారులగుటకు, నిజదేవునితో నిజసంబంధమును కలిగి ఉండుటకు మార్గమును కనుగొనవలెను.

అయితే సమాధానపరచబడుటను గూర్చి లేఖనము ఏమని చెప్పుచున్నది?

రోమా 5:10-11 :

ఏలయనగా శత్రువులమై యుండగా, ఆయన కుమారుని మరణము ద్వారా మనము దేవునితో సమాధాన పరచబడిన యెడల సమాధానపరచబడిన వారమై ఆయన జీవించుట చేత మరి నిశ్చయముగా రక్షింపబడుదుము అంతే కాదు మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనము దేవుని యందు అతిశయపడుచున్నాము. ఆయన ద్వారానే మనము ఇప్పుడు సమాధాన స్థితి పొందియున్నాము.

2కొరింథీయులకు 5:10 :

ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును.

2కొరింథీయులకు 7:10 :

దైవ చిత్తానుసారమైన దు:ఖము రక్షణార్థమైన మారుమనస్సును కలుగజేయును. ఈ మారుమనస్సు దు:ఖమును పుట్టించదు. అయితే లోకసంబంధమైన దు:ఖము మరణమును కలుగజేయును.

దేవునితో మనము సమాధానపరచబడాలి అనే ఆవసరత మనము గుర్తించినప్పుడు మన యొక్క ప్రవర్తనను గూర్చిన ఆశను ఆశక్తిని దేవుడు గుర్తించును. పాపక్షమాపణను పొందునట్లు యేసుక్రీస్తు దేవుని కుమారుడని మనము ఒప్పుకుంటాము. ప్రపంచము ముందు యేసు దేవుడని మనము సిగ్గుపడకుండా ఒప్పుకుంటాము. "యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొనిన యెడల" దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెనని ఒప్పుకొనిన యెడల నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములలో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును" రోమా 10:9-10.

"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును".

మన పాపపు స్థితిని గుర్తించడం అనేది దేవుని సందేశం అయిన సువార్తను వినడం విశ్వసించడం ద్వారా మాత్రమే జరిగే కార్యక్రమము. నీ పాపమును మోసిన గొర్రెపిల్లగా నీ విశ్వాసమును క్రీస్తు మీద ఉంచాలి. ఈ విధముగా మారుమనస్సును గూర్చిన ఆశక్తితో పాపములు క్షమించబడి నీవు మారుమనస్సు పొందెదవు (పాపమును విడిచి నీతి యందు ఆశక్తి కల్గిన ప్రజలుగా ఉండుట). ఈ విధముగా నీ పాపములు క్షమించబడి దుష్టత్వం నుండి విడుదల పొంది యేసు దేవుడని, క్రీస్తని ఒప్పుకుంటావు.

ఆయన మరణములోనూ, సమాధిలోనూ, పునరుత్థానములోనూ నీటిలో ముంచబడుట ద్వారా పాలు పొందుట వలన క్రీస్తు మాత్రమే నిన్ను నీ పాపము నుండి రక్షించగలడు.

ఈ విషయమే రోమా 6:3-7లో చెప్పబడినది.

"క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యము గలవారమై యుందుము. ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండటకు పాప శరీరము నిరర్థకమగునట్లు మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడా సిలువ వేయబడెనని యెరుగుదుము. చనిపోయినవాడు పాప విముక్తుడని తీర్పు పొందియున్నాడు".

కాబట్టి అది నీ వ్యక్తిగతానికే దేవుడు వదిలివేవాడు. మనకు ఎన్నుకునే స్వేచ్ఛ ఉన్నది. నీవు ఏమి ఎన్నుకున్నావు?

ప్రశ్నలు :

1) దేవుడు పాపమును సహిస్తాడు?

అవును.............          కాదు..................

2) మానవుడు ఎవరిచేత శోధింపబడ్డాడు?

ఎ) ......... దేవుడు

బి) ......... సాతాను

సి) ......... స్వకీయ దురాశలచేత

డి) ......... పైవన్నీ

ఇ) ......... (ఎ) మరియు (బి)

ఎఫ్) ......... (బి) మరియు (సి)

3) క్రీస్తు మరణము ద్వారా దేవునితో మానవుడు మాత్రమే సమాధాన పరచగలడు

అవును .........   కాదు .........

4) మారుమనస్సు అంటే

ఎ) ......... దు:ఖముగా నుండుట

బి) ......... మారవలెనని బలవంతము చేయబడుట

సి) ......... ఒకని జీవన విధానములో మార్పు

5) బాప్తిస్మము అనునది క్రీస్తు మరణము ద్వారా నూతన జీవితము పొందుటకు క్రీస్తు మరణములో పాలు పొందుట

అవును.........    కాదు.........

..................................................................

ఎన్నుకొనుటలో స్వాతంత్ర్యము

పాఠము : 5

దేవుడు ఎన్నుకున్న స్వేచ్ఛను మానవునికి ఇచ్చాడు

భూమి మీద సమయము ప్రారంభింపబడక ముందే దేవుడు ఎన్నుకునే అవకాశాలను ఏర్పాటు చేశాడు. దీనికి బైబిలే ఆధారము. సృష్టిని చేయుట అను నిర్ణయము. అనేక దూతలను చేయుట అను నిర్ణయము (మికాయేలు, గాబ్రియేలు మరియు సాతాను).

“మరియు తమ ప్రధానత్వమును నిలుపుకొనక, తమ నివాస స్థలమును విడిచిన దేవదూతలను, మహాదినమున జరుగు తీర్పు వరకు కటిక చీకటిలో నిత్య పాశములతో ఆయన బంధించి భద్రము చేసెను” యూదా 1:6.

దేవుడు (తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ) మానవుని ఎన్నుకునే ఆలోచన కలిగిన వాడిగా చేసెను. “మరియు దేవుడైన యెహోవా – ఈ తోటలోనున్న ప్రతి వృక్షఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును. అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినకూడదు. నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరునికాజ్ఞాపించెను” ఆది. 2:16-17.

కాబట్టి ఆదాము హవ్వలకు ఏ వృక్షఫలములను తినవలెనో ఎన్నుకునే స్వేచ్ఛ కలిగియున్నారు. దేవుడు వారికి పనిని కూడా అప్పగించి యున్నాడు.

“మరియు దేవుడైన యెహోవా నరుని తీసికొని ఏదేను తోటను సేద్య పరచుటకును దాని కాచుటకును దానిలో ఉంచెను” ఆది. 2:15.

దేవుడు, అనగా కుమారుడు, మనుష్యుని పోలికగా పుట్టటకు వారితో జీవించుటకు, శోధనలు ఎదుర్కొనుటకు మనుష్యుల చేత తిరస్కరింపబడుటకు నిర్ణయించుకొనెను (ఫిలిప్పీ. 2:6).

జీవితం అంతా మనము ఎన్నికచేసుకుంటూ ఉంటాము. కొన్ని ఎంపికలు రోజూ చేసే సాధారణ అలవాట్లు అయ్యి ఉంటాయి (ప్రతీ ఉదయం నిద్రలేచుట, తినుట, కొన్ని ప్రదేశాలకు వెళ్ళుట అనునవి).

కొన్ని ఎంపికలు దేవునితో మనకున్న సాంగత్యాన్ని లేదా సంబంధాన్ని చెడగొడతాయి.

| | | |
|---|---|---|
| మంచి స్నేహితులను కలిగి యుండుట | లేదా | చెడ్డ స్నేహితులను కలిగియుండుట |

..................................

| | | |
|---|---|---|
| మోటు హాస్యపు మాటలు | లేదా | నీ నోటి నుండి వచ్చు మాటలతో సంభాషణ వ్యర్థము అవ్వనివ్వవద్దు |

……………………

అహంకారము మరియు గర్వము లేదా మానవత్వం

………

స్వార్థము లేదా ఇతరులు గూర్చి శ్రద్ధ తీసుకొనుట

…………………………

| | | |
|---|---|---|
| మదిరిగా నుండుట | లేదా | పనిచేయుట |
| అబద్ధాలు | లేదా | సత్యము |
| సణుగుడు | లేదా | ఇతరులను కట్టుట |
| నరహత్య | లేదా | పొరుగువారిని ప్రేమించుట |
| స్వలింగసంపర్గం | లేదా | దైవసంబంధ జీవితం |
| దేవుని ప్రేమించుట | లేదా | లోకమును ప్రేమించుట |
| విని దేవుని విశ్వశించుట | లేదా | దేవుని మాటను తిరస్కరించుట |
| మారుమనస్సు | లేదా | తిరస్కరణ |
| దేవుని వాక్యము నందు నడుచుకొనుట | లేదా | దేవుని చిత్తాన్ని అనుసరించుట, మానివేయుట |
| విధేయత | లేదా | అవిధేయత |
| దేవునికి ఘనత | లేదా | సొంత ఘనత |
| దేవునితో పరలోకం | లేదా | దయ్యముతో నరకం |

శోధింపబడినప్పుడు కొన్ని ప్రమాదకరమైన పరిస్థితులలో కష్టమైన నిర్ణయాలు తీసుకుంటాము. యాకోబు ఇలా చెప్పాడు.

"ప్రతివాడును తన స్వకీయమైన దురాశ చేత ఈడ్వబడి మరులుకాల్పబడినవాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును". యాకోబు 1:14-15

మన ఎంపికలు వలన తప్పక ఫలితాలు సంభవిస్తాయి :

విత్తుట మరియు కోయుట అనుసూత్రం ఇక్కడ వర్తిస్తుంది.

"మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు, మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలయనగా తన శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరము నుండి క్షయమను పంట కోయును. ఆత్మను బట్టి విత్తువాడు ఆత్మ నుండి నిత్యజీవమను పంట కోయును" (గలతీ 6:7-8).

ఈ విధంగా కొన్ని ఫలితాలు మాత్రమే మనం భూమి మీద చూడగలము. మిగతా ఫలితాలు కేవలం తీర్పు దినమున మాత్రమే వెలుగులోనికి వస్తాయి.

మనం ఎన్నుకునే ఎంపికలు పాపం నుండి మనలను దూరంగా తీసుకువెళ్తాయి (పరలోకంలో ఉండే నీతిమంతులతో, నిత్యత్వంలో నిత్యదేవునితో ఉండుటకు) లేదా పాపం వైపునకు దగ్గరగా తీసుకు వెళ్తాయి (నిత్య నరకంలో సాతానుతో దుష్టులతో కూడా ఉండుటకు).

| ఎంపికలు | సంభవించే ఫలితాలు |
|---|---|
| ఆదాము, హవ్వలు అవిధేయులగుటకు ఎన్నుకొనుట | మరణము, బాధ, దు:ఖము మరియు తోట నుండి బహిష్కరింపబడుట |
| కయీను అర్పణ | దేవుని చేత గద్దింపబడుట |
| కయీను హత్య చేయుట | దేవుని చేత శపింపబడుట |
| నోవాహు విధేయుడగుట | ఓడలో రక్షింపబడుట |
| అబ్రహాము నీతిగా జీవించుట | అనేక జాతుల ప్రజలకు తండ్రి అయ్యాడు. ఆయన సంతానం (క్రీస్తు) దీవించబడుట |
| మోషే ఫరో కుమార్తె యొక్క కుమారుడు అని అనిపించుకొనుటకు ఇష్టపడలేదు | గొప్ప నాయకుడగుట |
| ఫరో ఆధారలను నమ్మక పోవుట | దు:ఖాన్ని అనుభవించుట మరియు అపజయం |

| | |
|---|---|
| ఇశ్రాయేలు తిరగబడుట | అనేక మంది అరణ్యంలో రాలిపోవుట |
| యెహోషువా దేవుని అనుసరించుట | వాగ్దాన భూమి చేరుట |
| ఏలే కుమారులను సరిగా పెంచకపోవుట | యెహోవా వారిని నాశనం చేయుట |
| రాజైన సౌలు అవిధేయుడగుట | సింహాసనం కోల్పోవుట |
| | (బలులు అర్పించుటకన్నా మాట వినుట శ్రేష్టము) |
| దావీదు శరీరాశకు ఈడ్వబడుట | దేవునికి వ్యతిరేఖంగా పాపము చేయుట |
| | బత్షెబ మరియు ఊరియా |
| దావీదు పాపమును కప్పుకొను | ఊరియాను హత్యే చేయుటతో పాపము చేయుట |
| దావీదు మారుమనస్సు పొందుట, క్షమాపణ కోరుట | దేవుడు క్షమించాడు కాని దావీదు పాప ఫలితాలను అనుభవించాడు |
| మరియ దేవుని దాసురాలగుట | తన ప్రజలను రక్షించుటకు కుమారుని కనుట |

క్రీస్తు మరియు ఆయన అనుచరులు చేసిన ఎంపికలు లేదా వారు ఎన్నుకున్న విషయాలు :

| | |
|---|---|
| క్రీస్తు మానవుడిగా వచ్చుట | ఆయన ద్వారా పాపక్షమాపణ కల్గుట |
| క్రీస్తు సాతానును ఆరాధించక పోవుట | సాతాను పారిపోవుట |
| క్రీస్తు నీతి యావత్తు నెరవేర్చుట | యొర్ధానులో బాప్తిస్మం పొందుట |
| యూదా యేసును అమ్మివేయుట | ఉరివేసుకొని చనిపోవుట |
| పేతురు యేసును ఎరుగను అనుట | గొప్ప విచారము |
| పేతురు మారుమనస్సు పొందుట, క్రీస్తు నొద్దకు వచ్చుట | పరలోక రాజ్య తాళపు చెవులు ఇచ్చుట |
| యేసు తనను సిలువ వేయనిచ్చుట | విధేయులైన వారందరూ రక్షింపబడుట |
| దేమా లోకమును స్నేహించుట | క్రీస్తును, పౌలును విడిచిపెట్టుట |

ఈనాటి క్రీస్తు అనుచరులు చేసే ఎంపికలు, ఫలితాలు

స్నేహముగా ఉండుట వలన స్నేహితులను కలిగి ఉండుట.

దైవ సంబంధమైన వ్యక్తిత్వం వలన నైతిక పనులు చేయుట

ఇతరులను గౌరవించుట వలన ఇతరుల చేత గౌరవింపబడుట

ఇతరులను తీర్పు తీర్చుట వలన అదే విధంగా మనము తిరిగి తీర్చుబడుట

ఇతరులను క్షమించుట వలన మనము క్షమించబడుట

ఇతరులను ప్రేమించుట వలన తిరిగి ప్రేమింపబడుట

అవసరతలో ఉన్న వారికి యిచ్చుట వలన ఆశీర్వాదాలు పొందుట

దయ కలిగి ఉండుట వలన దయ పొందుట

బైబిలు చదువుట వలన ఆత్మసంబంధమైన దృష్టినొందుట

మంచి మనస్సుతో వినుట వలన గ్రహించుట

విశ్వాసమును అభ్యసించుటవలన విశ్వాసము మరింత అభివృద్ధినొందుట

ఎంపిక చేసుకునే అవకాశం మనదే!

యెహోషువ మంచి సమాధానం చెప్పాడు. "యెహోవాను సేవించుట మీ దృష్టికి కీడని తోచిన యెడల మీరు, ఎవని సేవించెదరో, నది అద్దరిని మీ పితరులు సేవించిన దేవతలను సేవించెదరో, అమోరీయుల దేశమున మీరు నివశించుచున్నారే వారి దేవతలను సేవించెదరో నేడు మీరు కోరుకొనుడి, మీరెవరిని సేవింప కోరుకొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము అనెను" (యెహోషువ 24:15).

మనము కూడా అలాంటి ఎంపికలు చేసుకోవాలి. రక్షింపబడుటకు అవసరమైన దేవుని శక్తి సువార్తలో ఉన్నది. క్రీస్తు జీవితము, మరణము, సమాధి, పునరుత్థానము మరియు ఆరోహణమగుట.

దేవుని వాక్యము ఒకని హృదయములో పనిచేసి, దేవుని యందలి విశ్వాసం ఉంచి, ఆయన వాక్యానికి లోబడిన వ్యక్తిలో రక్షణ అనే మార్పు సంభవిస్తుంది.

క్రీస్తు చెప్పినది గుర్తు చేసుకొనుము :

అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరుకును, తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడును పొందును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడును. మరియు పౌలు ఏమని చెప్పెను

"మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు, మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరము నుండి క్షయమను పంటకోయును. ఆత్మను బట్టి విత్తువాడు ఆత్మ నుండి నిత్యజీవమను పంట కోయును".

కాబట్టి క్రీస్తులోనికి వచ్చుట మరియు సంఘమునకు చేర్చబడుట అనునది మన నిర్ణయము.

ప్రశ్నలు :

1. ఎంపిక చేసుకునే సామర్థ్యంతో దేవుడు మానవుని చేసెను.

.....అవును .....కాదు

2. ప్రతీవాడును తన స్వకీయ దురాశల చేత మరులుకొల్పబడి ఈడ్వబడుటయే పాపము

.....అవును .....కాదు

3. పాపపు దురాశలతో తృప్తి పొందాలనుకొనుట వలన మనము ఏమి విత్తామో అదే కోస్తాము

.....అవును .....కాదు

4. కొన్ని ఎంపికలు నీతిలోనికి నడిపిస్తే మరికొన్ని ఎంపికలు పాపములోనికి నడిపిస్తాయి

.....అవును .....కాదు

5. రక్షించుటకు దేవుని శక్తి క్రీస్తు యొక్క మరణములోని పునరుత్థానములోను ఉన్నది

.....అవును .....కాదు

...............................................................

క్రీస్తు నందు ఉండుట అనగా అర్థమేమిటి?

పాఠము : 6

నీవు సువార్త సందేశం అనగా సిలువ వేయబడిన, పునరుత్తానుడైన క్రీస్తును విని విధేయుడైనప్పుడు నూతన సృష్టిగా క్రీస్తు శరీరమైన సంఘములోనికి చేర్చబడతావు. అప్పుడు నీవు క్రీస్తు నందు ఉంటావు.

"ఆయన రక్తము వలన మనకు విమోచనము అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది" (ఎఫెసీ 1:7)

క్రీస్తు నందు ఉండుట యొక్క ప్రాధాన్యత ఎలాంటిదో క్రింది లేఖనాలు తెలియజేస్తాయి.

"ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు. ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను" (యోహాను 1:2-4).

ఎట్లనగా తన ప్రియునినందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపా మహిమ కీర్తి కలుగునట్లు, తన చిత్తప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమ చేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను. దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని నందు ఆయన రక్తము వలన మనకు విమోచనము అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది. కాలము సంపూర్ణమైనప్పుడు జరగవలసిన యేర్పాటును బట్టి ఆయన తన దయాసంకల్పము చొప్పున తన చిత్తమును గూర్చిన మర్మమును మనకు తెలియజేసి, మనకు సంపూర్ణమైన జ్ఞాన వివేచన కలుగుటకు, ఆ కృపను మనయెడల విస్తరింపజేసెను. ఈ సంకల్పమును బట్టి ఆయన పరలోకములో ఉన్నవేగాని, భూమి మీద ఉన్నవేగాని, సమస్తమును క్రీస్తు నందు ఏకముగా సమకూర్చవలెనని తనలో తాను నిర్ణయించుకొనెను.

ఎఫెసీ 1:5-10 : "క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది; ఏలయనగా అందరి కొరకు ఒకడు మృతి పొందెను గనుక అందరును మృతి పొందిరనియు, జీవించు వారిక మీదట తమ కొరకు కాక తమ నిమిత్తము మృతి పొంది తిరిగి లేచిన వాని కొరకే

జీవించుటకు ఆయన అందరి కొరకు మృతి పొందిననియు నిశ్చయించుకొనుచున్నాము. కావున ఇక మీదట మేము శరీరరీతిగా ఎవనినైనను ఎరుగము, మేము క్రీస్తును శరీరరీతిగా ఎరిగియుండినను ఇక మీదట ఆయనను అలాగు ఎరుగము. కాగా ఎవడైనను క్రీస్తున్నందున్న యెడల వాడు నూతన సృష్టి, పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను, సమస్తమును దేవుని వలననైనవి. ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధానపరచుకొనుచు ఆ సమాధాన వ్యాముని మాకు అప్పగించెను.

2 కొరింథీ. 5:14-19

"అలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా? అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము ఇక మీదట ఏలాగు దానిలో జీవించుదుము? క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతి పెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్య మందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగలవారమై యుందుము. ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థక మగునట్లు మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడా సిలువ వేయబడెనని యెరుగుదము. చనిపోయిన వాడు పాపవిముక్తుడని తీర్పు పొంది యున్నాడు".

రోమా 6:1-7 :

"ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోక సంబంధమైన మూల పాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వజ్ఞానము చేత మిమ్మును చెరపట్టుకొని పోవు వాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి. ఏలయనగా దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది. మరియు ఆయన యందు మీరును సంపూర్ణులైయున్నారు. ఆయన సమస్త ప్రధానులకును అధికారులకును శిరస్సై ఉన్నాడు. మీరును క్రీస్తు సున్నతి యందు శరీరేచ్ఛలతో కూడిన స్వభావమును విసర్జించి ఆయన యందు చేతులతో చేయబడని సున్నతి పొందితిరి. మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడా పాతి పెట్టబడిన వారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావ మందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి'.

(కొలస్సీ 2:8-12)

"శిక్ష విధించు వాడెవడు? చనిపోయిన క్రీస్తు యేసే, అంతేకాదు, మృతులలో నుండి లేచిన వాడును, దేవుని కుడి పార్శ్వమున ఉన్నవాడును మన కొరకు విజ్ఞాపనము కూడా చేయువాడును ఆయనే.. క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా? ఇందును గూర్చి వ్రాయబడినదేమనగా - నిన్ను బట్టి దినమెల్ల మేము వధింపబడిన వారము వధకు సిద్ధమైన గొర్రెలమని మేముఎంచబడిన వారము. అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైన ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరిఏదైనను, మన ప్రభువైన క్రీస్తు నందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను".

(రోమా 8:34-39)

"నా చిన్న పిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఎవడైనను పాపము చేసిన యెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రి యొద్ద మనకున్నాడు. ఆయనే మన పాపములకు శాంతికరమైయున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకును శాంతి కరమైయున్నాడు" 1యోహాను 2:1-2.

ఆయన యందు ఉండుటకు ఒకడు ఏమి చేయవలెను?

1. క్రీస్తు యొక్క సందేశాన్ని గ్రహించి, జ్ఞానాన్ని పొందుకొనుట
2. ఒకడు తన జీవితములో పాపము, అవినీతి ఉన్నది అని గుర్తించుట
3. పాప జీవితాన్ని విడిచి పరిశుద్ధ జీవితాన్ని జీవించుటకు నిర్ణయించుకొనుట
4. తండ్రియైన దేవుడు మన ప్రభువైన క్రీస్తు ద్వారా పాపములను, అపవిత్రతను కడుగుతాడు అని విశ్వాసముంచాలి.
5. మనుష్యులందరి యెదుట బహిరంగముగా క్రీస్తును దేవునిగా పాపపరిహారార్థముగా ఆయన శరీరాకారముతో లోకములోనికి వచ్చెనని నమ్ముట.
6. క్రీస్తు యొక్క విమోచన సందేశం, సమాధాన సందేశం విని లోబడి క్షమాపణను పొందుట

   (ఎ) పాపమునందు చనిపోవుట ద్వారా

(బి) బాప్తిస్మము నందు, ముంచబడుట ద్వారా ఆయనతో పాటుగా సమాధి చేయబడుట

(సి) పాపము నందు మరణించి పునరుత్థానుడగుట వలన నూతన సృష్టిగా చేయబడుట

(డి) క్రీస్తు మరియు అపోస్తలుల బోధయందు జీవించుట

(ఇ) ఆయన యొక్క పాపపరిహారార్థ బలిని, సిలువ మరణమును మరియు పునరుత్థానమును గుర్తు చేసుకొనుట

(ఎఫ్) క్రీస్తు శరీరములో ఒక అవయువముగా బాధ్యతను గుర్తెరిగా చేయుట

అలా జీవించి క్రీస్తునందున్న వారు దేవుని యెదుట భూమి మీద జీవించిన జీవితము కొరకు లెక్క అప్పజెప్పవలసినపుడు క్రీస్తు అను ఉత్తరవాది మనము క్రీస్తు నందున్న వారమని తండ్రి యెదుట ఒప్పుకుంటారు.

ప్రశ్నలు :

1. క్రీస్తు నందు మనకు పాపక్షమాపణ ఉన్నది

.....అవును ......కాదు

2. క్రీస్తు నందు పాప పురుషుడు సిలువవేయబడ్డాడు

.....అవును ......కాదు

3. క్రీస్తు నందు దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత నివసించుచున్నది

.....అవును ......కాదు

4. క్రీస్తు యేసునందలి దేవుని ప్రేమ నుండి ఎవరూ మనలను ఎడబాపనేరరు

.....అవును ......కాదు

5. క్రీస్తు నందు ఉన్నవారికి దేవుని యెదుట తండ్రి అను ఉత్తరవాది ఉన్నాడు

.....అవును ......కాదు

..........................................................................

ప్రభువు ఏవిధంగా ఆయన సంఘములను నిర్వహిస్తారు?

పాఠము 7:

తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును అని గాబ్రియేలు దూత మరియకు చెప్పెను. సువార్తకు లోబడి, బాప్తిస్మము పొందిన వారు రక్షింపబడుదురని యేసు తన శిష్యులకు అనగా అపోస్తలులకు చెప్పెను. దేవుడు రక్షింపబడిన వారిని అనుదినము వారితో కూడా చేర్చుచున్నాడు. (అపో॥ కా. 2:47) సంఘము అను శరీరమునకు ఆయన శిరస్సయి ఉన్నాడు. (ఎఫెసీ 4:23) పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడిన వారు. (కొలస్సీ 1:23) ఆయన చిత్తమును వారు సంపూర్ణముగా నెరవేర్చుచూ వచ్చిన యెడల నిత్యజీవము నందు ఉంటారు. కాబట్టి ప్రభువు స్థాపించిన సంఘము యేసును వారి రక్షకుడుగా ప్రభువుగా అంగీకరించినవారు మాత్రమే ఉందురు.

ఆయన వారి పనిని కూడా నియమించియున్నాడు :

మత్తయి 28:18-20 :

"పరలోకమందును, భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను".

మార్కు 16:15-16 :

"మీరు సర్వలోకమునకు వెళ్ళి, సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును నమ్మని వానికి శిక్ష విధింపబడును.

ఎఫెసీ 3:8-11 :

"దేవుడ మన ప్రభువైన క్రీస్తు యేసు నందు చేసిన నిత్య సంకల్పము చొప్పున పరలోకములో ప్రధానులకును అధికారులకును సంఘము ద్వారా తన యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి శోధింప శక్యము కాని క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో ప్రకటించుటకును, సమస్తమును సృష్టించిన దేవుని యందు పూర్వకాలము నుండి మరుగైయున్న ఆ మర్మమును గూర్చిన

యేర్పాటు ఎట్టిదో అందరికిని తేటపరచుటకును, పరిశుద్ధులందరిలో అత్యల్పుడనైన నాకు ఈ కృప అనుగ్రహించెను".

ఈ విధముగా రక్షింపబడిన ఒక్కొక్కడు క్రీస్తు శరీరములో అవయువములుగా పోల్చబడ్డారు.

రోమా 12:4-5 : "ఒక్క శరీరములో మనకు అనేక అవయువములుండినను, ఈ అవయువములన్నిటికిని ఒక్కటే పని యేలాగు అండదో ఆలాగే అనుకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయువములయై యున్నాము".

కాబట్టి శరీరములో ఉన్న ప్రతీభాగము ఇంకొక అవయువము కంటే ఎక్కువ కాదు, తక్కువ కాదు. అందరూ సమానమైన బాధ్యతను కలిగి ఉన్నారు. కాబట్టి సంఘములో అందరికంటే ఎక్కువగా నిన్ను నీవు ఎప్పుడూ ఊహించుకోవద్దు.

ఇది కేవలము బాధ్యతలు అయి ఉన్నాయి కానీ సమాజములో ఉన్నట్టుగా పేరుపొందే స్థానాలు కాదు.

ఉదాహరణకు :

రోమా 12:6-8 : ప్రవచించుట, బోధించుట, సేవించుట, ప్రోత్సహించుట, ఇచ్చుట, నడిపించుట మరియు కృపను చూపించుట.

1కొరింథీయులకు 12:7-10 : బుద్ధి, జ్ఞానము, విశ్వాసము, స్వస్థపరచువరము, అద్భుతకార్యములు, ఆత్మల వివేచన, ప్రవచనము, భాషలు మాట్లాడుట, భాషలకు అర్థము చెప్పుట.

1పేతురు 4:8-11 : ఒకనినొకడు ప్రేమించుకొనుట, ఉపచారము చేయుట, దైవోక్తులను బోధించుట, దేవుడు అనుగ్రహించు సామర్థ్యము నొంది ఉపచారము చేయుట.

"మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞానము విషయములోను ఏకత్వము పొంది సంపూర్ణ పురుషులగు వరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు, ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను, ఉపదేశకులనుగాను నియమించెను" (ఎఫెసీ 4:11-14).

??? (అపోస్తోలోస్) పంపబడినవాడు. ప్రభువైన యేసు తండ్రియైన దేవునితో ఆయనకున్న సంబంధాన్ని తెలియజేయుటకు ఈ పదాన్ని వాడటం జరిగింది.

హెబ్రీయులకు 3:1 : "ఇందువలన, పరలోక సంబంధమైన పిలుపుతో పాలుపొందిన పరిశుద్ధ సహోదరులారా, మనము ఒప్పుకొనిన దానికి అపోస్తలుడును ప్రధాన యాజకుడైన యేసు మీద లక్ష్యముంచుడి" మరియు ???? (అపోస్టెల్లో) పంపబడుటకు నిర్ణయింపబడినవాడు

యోహాను 17:3 : "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము"

అపోస్తలులకార్యములు 1:21-22 ప్రకారం

"కాబట్టి యోహాను బాప్తిస్మమిచ్చినది మొదలుకొని ప్రభువైన యేసు మన యొద్ద నుండి పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు, ఆయన మన మధ్య సంచరించుచుండిన కాలమంతయు మనతో కలిసియున్న వీరిలో ఒకడు, మనతో కూడా ఆయన పునరుత్థానమును గూర్చి సాక్షియై యుండుటకు ఆవశ్యకమని చెప్పెను.

మత్తీయను ఎన్నుకొనుటతో అపోస్తలుల ఎంపిక పూర్తి అయినది. అయితే ఒక్క అపోస్తలుడైన పౌలుకు మాత్రమే ఆ తర్వాత ఆ అవకాశం ఇవ్వబడినది.

ప్రవక్తలు :

??? (ప్రొఫెటస్) - భవిష్యత్‌ను చెప్పువాడు. ప్రేరేపింపబడిన వక్త. ప్రవక్త దేవుని చేత యివ్వబడిన సందేశం ప్రకటిస్తాడు. యెహోవా దర్శనము పొందినవాడు. ప్రవక్త దేవుని నోరు. దేవుని నామమున, దేవుని అధికారముతో మాట్లాడువాడు (నిర్గమకాంము 7:1). మాట్లాడుటకు దేవుని నోరు అయి ఉన్నాడు (యిర్మియా 1:9, యెషయా 51:16). 1కొరింథీయులకు 13:8 "ప్రవచనములైనను నిరర్థకములగును" "ప్రేమ శాశ్వత కాలముండును". అని చెప్పుచున్నది. నిరర్థకము అగుట అనుపదము గ్రీకు పదములో "కటార్గియె" అనగా శాశ్వతముగా ఉపయోగము లేకపోవుట అని అర్థము.

(బైబిల్ సాఫ్ట్ న్యూ ఎక్స్‌హాస్టివ్ స్ట్రాంగ్స్ నంబర్స్ అండ్ కాంకార్డెన్స్ విత్ ఎక్స్‌పాన్‌డెడ్ గ్రీక్ - హెబ్రీ డిక్షనరీ)

ప్రచురించువారు (ఎవాంజిలిస్ట్‌లు) :

??? (ఎవాంజలిస్టెస్) మంచి మాటలను బోధించువారు, శుభసందేశకులు అనగా సువర్తను ప్రకటించువారు : ఫిలిప్పు మరియు తిమోతి నిర్దిష్టముగా ఎవాంజిలిస్ట్‌లుగా పిలువబడ్డారు. ఫిలిప్పు సువార్తను ప్రచురించాడు. అన్యులకు బోధించడంలో పౌలుకి, తిమోతి కూడా సహకరించాడు. ప్రచురించుటకు దగ్గర ప్రాంతానికి అయినా, సుదూర ప్రాంతానికి అయినా వెళ్ళి ఒకచోట కంటే అనేకచోట్ల ఎక్కువ

దినములు గడుపుట పౌలు విషయంలో తటస్థించుట మనము చూడగలము. సువార్తను వినువారి యొక్క స్థాయిని బట్టి ఒక ప్రదేశంలో ఉండుట లేదా ఆ ప్రదేశాన్ని విడిచి వెళ్ళుటను నిర్ణయిస్తుంది.

అనుకున్న సమయం కంటే ఎక్కువ సమయం, సువార్తను ప్రచురించుట సంపూర్ణం అయ్యే వరకు ఉండుట. ఈ విషయంలో జరుగును.

??? (సువార్తికుడు) :

??? అను పదం సువార్తికుడుగా (ప్రీచర్‌గా) తర్జుమా చేయబడింది. 1తిమోతి 2:7 మరియు 2 తిమోతి 1:11, రోమా 10:14లో ప్రకటించువాడు (కెరుస్సో) (???) అను పదము అర్థాన్ని తెలియజేస్తుంది. ప్రకటించుట (కెరక్స్) అనుపదము సువార్త ప్రకటన అను అర్థము తెలియజేస్తుంది.

ఎవాంజిలిస్టెస్ (???) అను పదం మంచి సమాచారము తెలియజేస్తుంది.

(వైన్స్ ఎక్స్‌పోజిటరీ డిక్షనరీ ఆఫ్ బిబ్లికల్ వార్డ్స్, కాపీరైట్ (??) 1985, తోమస్‌నెల్సన్ పబ్లిషర్స్)

కాపరులు మరియు బోధకులు (పాస్టర్స్ మరియు టీచర్స్) :

పెద్దలు, ఉపదేశకులు, పరిచారకులు, పర్యవేక్షకులు, సంరక్షకులు, కాపరులు, కావలి వారు అనునవి పనిని సూచించుటకు వాడబడిన పదములై యున్నవి. కొంతమంది తర్జుమాదారులు ఈ మాటలను ఉద్యోగము, మరియు ఉన్నత స్థాయిగా అర్థించుకున్నారు (పౌలు పని అని సంభోధించడం వలన). కాబట్టి ముందు చెప్పబడిన రీతిగా ఇది పని కాదు సమాజంలో ఉండే ఉన్నత స్థాయి కాదు గాని ఒక మంచి బాధ్యతయైయున్నది. (ఎర్గో (???) - పని, క్రియ, ప్రయాస) ఈ పదములన్నీ గ్రీకు భాష నుండి తీసుకోబడినవి.

1. ప్రెసెబెట్రోస్ - పెద్ద, అనుభవజ్ఞుడు ???
2. ఈపిస్‌కోపిస్ (???) ఇతరులను ప్రమాదం నుండి రక్షించువాడు. పర్యవేక్షించుట లేదా సంరక్షించుట

   గ్రీకు సెప్టాజింటు నుండి చేయబడిన ఇంగ్లీషు తర్జుమాలో ఈపిస్‌కోపిస్ అనుపదం కాపరిగా ఉపయోగించబడింది.
3. పాయ్‌మెనాస్ - కాపరి, ఉపదేశకుడు (తమ సంరక్షణలో పెంచువారు)

క్రింద చెప్పబడిన వివరణలు గుర్తించండి :

1) ప్రెస్‌బిటెరోస్ అనునది గ్రీకు పదం : పెద్ద అనునది ఆంగ్లోసాక్సన్ మరియు ఈ రెండు పదాలు “పరిపక్వత”

2) ఈపిస్‌కోపిస్ అనునది గ్రీకు పదం, బిషప్ అనునది లాటిన్ పదం, ఓవర్‌సీర్ అనునది ఆంగ్లోసాక్సన్ పదం. ఈ మూడు పదాలు పర్యవేక్షించుట అను అర్థాన్ని తెలియచేస్తున్నాయి (కాపరి తన మందను కాచుకున్నట్లు)

3) పాయ్‌మెన్ అనునది గ్రీకు పదం పాస్టర్ అనుపదం లాటిన్ మరియు కాపరి ఆంగ్లోసాక్సన్ ఈ మూడు పదాలు సంరక్షించుట, పెంచుట అను అర్థం ఇస్తున్నాయి.

(గార్లండ్ యమ్. రాబిన్‌సన్, గాస్పల్ అడ్వకేట్, పే.105, ఫిబ్రవరి 21, 80) -

సంరక్షకులుగా, కాపరులుగా, పెద్దలుగా ఎన్నిక అయిన వారు కొన్ని ప్రత్యేక లక్షణాలు అర్హతలు 1తిమోతి 3:2-7 మరియు తీతుకు 1:6-9లో చెప్పబడిన రీతిగా కలిగియుండవలెను. వారు తమ సమయాన్ని బోధనను క్రైస్తవులను ఆత్మీయంగా అభివృద్ధి చేయుటకు కేటాయించవలెను. ఎవరి గూర్చి వారు తమ సమయాన్ని కేటాయింపబద్దులైయున్నారో వారి యొక్క అవసరతలను కూడా వ్యక్తిగతంగా అయినా, సామూహికంగా అయినా ముందుగా గుర్తెరగవలసినవారైయున్నారు. అబద్ధబోధ నుండి, అబద్ధబోధకుల నుండి సంక్షించి, కాపాడి, దేవుని వాక్యమునందు ఎదుగునట్లు అలాగే ఎవరైతే క్రీస్తు నుండి తొలగిపోయారో వానిని మరలా క్రీస్తు నందు ఐక్యతలోనికి వారిని నడిపించవలసిన బాధ్యతను కూడా కలిగియున్నారు. కాబట్టి ఇంత బాధ్యతను కలిగియున్న వారు దేవుని వాక్యాన్ని అలాగే సాతాను యొక్క కుయుక్తిని కూడా గుర్తెరగవలసినవారై యున్నారు. ఎందుచేతనంటే సాతాను ఎవరిని మ్రింగుదునా అని గర్జించు సింహమువలె తిరుగులాడుచున్నాడు. కాబట్టి సేవకులైనవారు దేవుని మంద మీద అజమాయిషీ చేయక మితముగా ఉండి అధికారుల వలె కాక దేవునికి ప్రీతికరమైన దాసులవలె ప్రేమకలిగి సత్యము చెప్పవలసిన వారైయున్నారు.

దేవుని సేవకుల యొక్క కృత్యములు వివరించు లేఖనాలు :

1తిమోతి 5:17 : బాగుగా పాలన చేయు పెద్దలను (గ్రీకు భాష నందు ??? (ప్రొయిస్టమి) “అధికారం కలిగియుండుట”, నిర్వహించుట అను అర్థమును కూడా ఇచ్చును. (వైన్స్ ఎక్స్‌పోజిటరీ డిక్షనరీ ఆఫ్ బిబ్లికల్ వార్డ్స్, కాపీరైట్ ?? 1985, తోమస్ నెల్సన్ పబ్లిషర్స్)

విశేషముగా వాక్యముందును ఉపదేశమందును ప్రయాస పడువారిని, రెట్టింపు సన్మానమునకు పాత్రులనుగా ఎంచవలెను. (ఆర్‌యస్‌వి) (??? వెర్షన్ బోధించుట బదులు హితబోధ చేయుట అను అర్థము).

యాకోబు 5:14-17 :

మీలో ఎవడైనను రోగియై యున్నడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను. వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతని కొరకు ప్రార్థన చేయవలెను. విశ్వాస సహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును. ప్రభువు అతని లేపును. అతడు పాపములు చేసిన వాడైతే పాపక్షమాపణ నొందును. మీ పాపములను ఒకనితో ఒకడు ఒప్పుకొనుడి. మీరు స్వస్థత పొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థన చేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మన:పూర్వకమైనదై బహుబలముగలదై యుండును.

1పేతురు 5:1-4 :

తోటిపెద్దను, క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షిని, బయలుపరచబడబోవు మహిమలో పాలివాడనైన నేను మీలోని పెద్దలను హెచ్చరించుచున్నాను. బలిమిచేతకాక దేవుని చిత్తప్రకారము ఇష్టపూర్వకముగాను, దుర్లాభాపేక్షతో కాక సిద్ధమనస్సుతోనూ మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి. మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువులైనట్టుండక మందకు మాదిరులుగా ఉండుడి. ప్రధాన కాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటము పొందుదురు.

అపో॥ కార్యములు 20:17, 28

“అతడు మిలేతునుండి ఎఫెసునకు వర్తమానము పంపి సంఘపు పెద్దలను పిలిపించెను ...దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేని యందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా యుండుడి”.

అపోస్తలులకార్యము 20:34-35 :

“నా అవసరముల నిమిత్తమును నాతో ఉన్నవారి నిమిత్తమును ఈ నా చేతులు కష్టపడినవని మీకే తెలియును. మీరును ఈలాగు ప్రయాసపడి. బలహీనులను సంరక్షింపవలెననియు “పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యము అని ప్రభువైన యేసు చెప్పిన మాటలు జ్ఞాపకము చేసికొనవలెననియు అన్ని విషయములలో మీకు మాదిరి చూపితినని చెప్పెను”.

తీతుకు 1:5, 9:

నేను నీకాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్నవాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించు నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని ....తాను హితబోధ విషయమై జనులను హెచ్చరించుటకును ఎదురాడు వారి మాట ఖండించుటకును శక్తిగలవాడగునట్లు ఉపదేశమును అనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొనువాడునై యుండవలెను.

పరిచారకులు (డీకన్ - ????) :

దయకోనోస్ (???) / దయకోన్ (???) స్త్రీ అయినా పురుషులయినా - అప్పగించిన పని చేయుటకయినా ఇతరుల బాధ్యతలను అమలు జరుపుటకైనను 1తిమోతి 3:8-13లో అర్హతలు ఇవ్వబడ్డాయి.

1తిమోతి 1 నుండి 7వచనాలలో పౌలు కాపరుల బాధ్యతలను చర్చించుట జరిగినది కొంతమంది తర్జుమాదారులు దీన్ని ఒక ఉద్యోగముగా, ఉన్నతస్థాయి అపార్థము చేసికొనిరి. పౌలు పని అని చెప్పుట వలన వారు ఆలాగు అర్థించుకున్నారు (??? - పని, క్రియ) పౌలు సేవకుల యొక్క ఇతర ఆత్మీయ బాధ్యతలను కూడా చర్చించారు.

(ఎ) సాధారణంగా సేవకులు (??? - దయకోనోస్ - మధ్యస్థలింగమును సంబోధించెను) - 8వ వచనం

(బి) స్త్రీలు (??? - స్త్రీ లేదా భార్య) - 11వ వచనం. గ్రీకు పదము. సందర్భాన్ని బట్టి స్త్రీ లేదా భార్య అని ఉపయోగించబడినది.

(సి) వివాహం అయిన దాసుడు (??? - దయకోనోయ్) - 12వ వచనం.

ఈ పరిచారకులైనవారు ఎవరైతే సంరక్షకులకు, కాపరులకు సహకరించినవారై వారు కూడా యాధావిధిగా అవే లక్షణాలు కలిగియుండాల్సినవారై యున్నారు.

(ఎ) అపోస్తలుల కార్యములలో ఎన్నుకోబడ్డ ఏడుగురు కూడా విధవరాండ్ర అవసరతలను తీర్చడానికి ఎన్నుకోబడ్డ పరిచారకులు అని, 1తిమోతి, తీతుకులో చెప్పబడడ్డ వారని కాని దాసులు కాదని ఊహించారు. కానీ వారు మాత్రము అపోస్తలులకు భారమును తగ్గించుటకు ఎన్నుకోబడ్డవారు. ఇందువలన వారు “ప్రార్థనయందును వాక్యపరిచర్యయందును ఎడతెగక యుందుమని చెప్పిరి”.

(బి) మరికొంతమంది ??? అనే పదము పరిచారకులుగా (డీకన్స్‌గా) తర్జుమా చేయబడింది. (పెద్దలను గూర్చిన ఆలోచనతో) అనగా ఈ పరిచారకులు పెద్దలు అనువారితో వారు చేయు పనిలో సహకరించువారై అర్హతలను కలిగిన వారైయుంటారు.

క్రైస్తవులు అందరూ :

క్రైస్తవులు అందరూ దాసులే, పరిచారకులే (??? లాటిన్ తర్జుమా అయి ఉన్నది). క్రీస్తు యొక్క శరీరము యొక్క అవసరతలను బట్టి అనగా అనేకులను క్రీస్తులోనికి తెచ్చుట మరియు ఫలించునట్లు చేయుట, అందరూ క్షేమాభివృద్ధి నొందునట్లు విశ్వాసమందు ప్రోత్సహింప చేయవలసినవారై యున్నారు.

రోమా 12:3-6 :

"తన్ను తాను ఎంచుకొనతగిన దాని కంటె ఎక్కువగా ఎంచుకొనక, దేవుడు ఒక్కొక్కనికి విభజించి యిచ్చిన విశ్వాస పరిమాణ ప్రకారము, తాను స్వస్థబుద్ధిగల వాడగుటకై తగిన రీతిగా తన్ను ఎంచుకొనవలెనని నాకు అనుగ్రహింపబడిన కృపను బట్టి మీలోనున్న ప్రతివానితోనూ చెప్పుచున్నాను. ఒక్క శరీరములో మనకు అనేక అవయువములుండినను, ఈ అవయువములన్నిటికిని ఒక్కటే పని ఏలాగు ఉండదో ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయువములమైయున్నాము. మనకనుగ్రహింపబడిన కృపచొప్పున వేర్వేరు కృపావరములు కలిగిన వారమైయున్నాము".

2తిమోతి 2:20-21 : "గొప్ప యింటిలో వెండిపాత్రలును బంగారుపాత్రలును మాత్రమేగాక కఱ్ఱవియు మంటివియు కూడా ఉండును. వాటిలో కొన్ని ఘనతకును కొన్ని ఘనహీనతకును వినియోగింపబడును. ఎవడైనను వీటిలో చేరక తన్ను తాను పవిత్రపరచుకొనిన యెడలవాడు పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచబడి ఘనత నిమిత్తమైన పాత్రయై యుండును".

కాబట్టి క్రీస్తు స్థాపించిన సంఘము విశ్వాసుల సమ్మేళనం, విధేయులైన పిల్లల సమూహమూ తనకు అప్పగింపబడిన పనిని పూర్తి చేయవలసినదై యున్నది. అంతేకాకుండ ఒకనియందు ఒకడు శ్రద్ధకలిగి సంఘమునకు శిరస్సయి ఉన్న క్రీస్తు యొక్క అన్ని సేవలను క్రీస్తు ఆశించు సత్కార్యాలు చేయవలసినదైయున్నది.

ప్రశ్నలు :

1) క్రీస్తు తన సంఘాన్ని సహకరించుకొనుటకు, నీతి యందు శిక్ష చేయుటకు మరియు విశ్వాసమునందు ఏకత్వాన్ని కట్టుటకు నిర్వహించును

....అవును ....కాదు

2) అపోస్తలులు క్రీస్తు యొక్క జీవితానికి, బోధనలకు చేసిన అద్భుత కార్యములకు ప్రత్యక్షసాక్షులై యున్నారు

....అవును ....కాదు

3) క్రీస్తు యొక్క మరణాన్ని మరియు పునరుత్థానమును ఎవరు ప్రకటించారు

(ఎ) ఎవాంజిలిస్ట్‌లు

(బి) పాస్టర్స్

(సి) పుల్‌పిట్ ప్రసంగీకులు

(డి) క్రైస్తవులు

(ఇ) ఎ మరియు బి

(ఎఫ్) ఎ మరియు డి

4) ఉపదేశకులు (పాస్టర్స్) యొక్క పని ఏమనగా

(ఎ) సంఘము నందు కార్యనిర్వహణ పని

(బి) కూడిన క్రైస్తవులకు ప్రసంగాలు బోధించుట

(సి) తమ వద్దనున్న మందను గూర్చి శ్రద్ధ కలిగి యుండుట

(డి) క్రైస్తవులందరూ ఆత్మీయ శరీరం వృద్ధి అగుటకు అవసరమైన విధులు చేపట్టాలి

....అవును ....కాదు

ఈ అధ్యయనాన్ని గ్రహించవుట కొరకు అవసరమైన మరికొన్ని ప్రశ్నలు :

1) పాప జీవితం నుండి నీతియుక్తమైన జీవితంలోకి మారిన విధేయులైన విశ్వాసులతో ప్రభువు నా సంఘమును కట్టుదును అని చెప్పెను

....అవును ....కాదు

2) పెంతెకొస్తను దినమున పేతురును మేమేమి చేయవలెనని అడిగిన వారితో "మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తం యేసు క్రీస్తు నామమున బాప్తిస్మం పొందుడి అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు.

....అవును ....కాదు

3) యూదా నాయకులు సంఘములో చేర్చబడిన వారిని హింసించుట ద్వారా క్రీస్తు స్థాపించిన సంఘమును నాశనం చేయాలని

చూశారు

....అవును ....కాదు

4) మానవ జీవితంలో నిర్ణయాలు తీసుకొనుటకు తొందరగా, తర్వాత, మరణం తర్వాత నిర్ణయాలు తీసుకొనుటకు అవకాశాలు ఉన్నాయి.

....అవును ....కాదు

5) దేవునితో నిత్యజీవమును పొందుటకు ప్రతీ నీతిమంతుడు

(ఎ) మరణించి, సమాధిచేయబడి, పునరుత్థానుడై తిరిగి ఆరోహణుడైన క్రీస్తు సువార్త సందేశాన్ని విశ్వసించాలి

(బి) దేవుని చిత్తానికై విధేయతతో జీవించుటకు ఎన్నుకోవాలి

(సి) పాపక్షమాపణ నిమిత్తం క్రీస్తులోనికి బాప్తిస్మం పొందాలి

(డి) దేవుని కొరకై విశ్వాసం కలిగి జీవించాలి

(ఇ) పైనున్నవన్నీ

6) పాపము నుండి విమోచన చాలా మతములలో పొందవచ్చును

....అవును ....కాదు

7) క్రీస్తునందున్న ప్రతీ ఒక్కరూ నూతన సృష్టియే

....అవును ....కాదు

8) ఒకడు పాపము నందు మరణించుట, దేవుని నుండి క్షమాపణ పొందుట, నీటిలో బాప్తిస్మంలో సమాధి చేయబడుట, క్రీస్తు శరీరము నందు ఉంచబడుటకు తిరిగి లేపబడుట ద్వారా నూతన సృష్టి అగును

....అవును ....కాదు

9) మానవుని పాపమునకు దేవుడు వెంటనే స్పందించుట అను సందర్భాలు పాతనిబంధనలో లేవు

....అవును ....కాదు

10) పాపము వలన వచ్చు జీతము

(ఎ) మరణము

(బి) దేవుని నుండి ఎడబాటు

(సి) ఎ మరియు బి

11) పాపము నుండి విమోచింపబడి, క్రీస్తు రక్తము ద్వారా, కడుగబడి ఆయన మాటలు అనగా వాక్యము యందు విశ్వసించి సువార్తను నమ్మిన వారి సమూహమే క్రీస్తు స్థాపించిన సంఘము

....అవును ....కాదు

12) సంఘమునకు శిరస్సు ఎవరు?

(ఎ) పేతురు

(బి) పౌలు

(సి) పోప్

(డి) క్రీస్తు

13) సంఘము ఎప్పుడు స్థాపించబడింది?

(ఎ) వెయ్యేండ్ల పాలనలో స్థాపించబడును

(బి) అలంకారప్రాయముగా స్థాపించబడింది

(సి) అపోస్తలులు, శిష్యుల జీవితకాలంలో స్థాపించబడింది.

14) సంఘములో అతి ప్రాముఖ్యమైన వ్యక్తి ఎవరనగా

(ఎ) పోప్ ఉపదేశకులు

(బి) పరిచారకులు, పెద్దలు, కాపరులు

(సి) సేవకులు

(డి) ప్రతీ సభ్యుడు

(ఇ) సువార్తికుడు

15) నిత్యజీవమునకు వెళ్ళుట అనునది ఎవరి ఇష్టము లేదా ఎవరి ఎంపిక?

(ఏ) మానవునికి ఎన్నుకునే స్వాతంత్ర్యం లేదు

(బి) ఒకడు కూడుకునే సంఘముదాన్ని నిర్ణయించును

(సి) ప్రతీ మానవుడు తన సొంత యిష్టాన్ని కలిగియున్నాడు.

వందనములు ?????????